కథ

# లిఫ్ట్

కె. హరనాథ్

**మా మూలుగా నా విషయంలో ఇంటి నుంచి ఆఫీసుకి, ఆఫీసు నుంచి డైరెక్టుగా ఇంటికొస్తే మాత్రం కరెక్టుగా నూటయాభై రూపాయలు పెట్రోలు ఖర్చవుతుంది.**

కాని నాకు మాత్రం ఆరొందలు పైచిలుకే అవుతుంది. చేతికున్న ఐదేళ్ళు సమానంగా ఉండనట్లే మనిషి మనిషికి అలవాట్లు వేరువేరుగా ఉంటాయి. సాయంత్రం ఆఫీసు నుంచి బయటకు రాగానే ఇంటికెళ్ళి పోయే శ్రీ రామచంద్రులు ఏ కొద్దిమందో ఉంటారన్నది నగ్నసత్యం. మరి కొందరు ఫ్రెండ్స్‌తో జాలీగా ఏ బార్‌కో లేక ఏ హాలివుడ్ సినిమాకో వెళ్తుంటారు. అదీ ఇదీ కాకపోతే మరేదో పార్ట్‌టైమ్ జాబ్ ఓ రెండు మూడు గంటలు చేసుకునే కష్టజీవులు లేకపోలేను. కాని నా విషయంలో వీటన్నింటికి విరుద్ధంగా మరో 'హాబీ' ఫెవికోల్ లాగా పట్టుకుని వదలి పెట్టడం లేదు. అదే... "అందమైన అమ్మాయి కనబడితే చాలు. పరిచయం ఉన్నా లేకపోయినా లిఫ్ట్ కావాలా? అని అడగటం" సాయంత్రం ఐదు నుంచి ఎనిమిది వరకు నా డ్యూటీ ఇదేనండి. అలాగని ఈ మహానగరంలో స్కూటరున్న మగాణ్ణి నేనొకడినే కాదు. కానీ అందరికి ఆ టాలెంట్ ఉండదు కదా... మనకున్న అరవై ఆరు కళల్లో అమ్మాయిలకు లిఫ్ట్‌లివ్వటం కూడా ఒక కళే అని నా మటుకు నేను భావిస్తున్నాను. ఎందుకంటే లిఫ్ట్‌ల చక్రవర్తిని కనుక. ఇప్పటి వరకు ఎంతమందికి లిఫ్ట్ ఇచ్చాను అన్నది ఖచ్చితంగా లెక్క మాత్రం చెప్పడం కష్టం. కాని సాక్షాలు, ఆధారాలు ఉంటే 'గిన్నిస్ బుక్' దాకా కూడా వెళ్ళేవాడినేమో? ప్చ్... ఆ ఛాన్సు నాకికలేదు. మరో విషయం ఏమిటంటే మా బ్యాంక్‌లో పని చేసేవాళ్ళకి లిఫ్ట్ ఇవ్వటం అంటే రకమైన ఎలర్జీగా ఫీలవుతుండేవాడిని. దాంట్లో థ్రిల్ కూడా ఉండదు. అందుకే ఆ ప్రయత్నం అసలు చేయను. ప్రతి విషయంలో 'అనుభవం' అడుగుతుంటారు. అలాంటి అనుభవాన్ని అమ్మాయిలకి లిఫ్ట్ ఇవ్వటంలో ఎంతో గడించానని నేననుకుంటున్నాను. ఎందుకంటే ఈనాటి వరకూ ఏ అమ్మాయి ఎదురు తిరిగి 'ఛీ...పో' అనలేదు కనుక. మరి అది నా మొహంలో ఉన్న మహాత్యమో లేక 'ఈ సిటీ బస్సుల కోసం వేచి విసుగొచ్చి ఏదోలా ఇంట్లో పడితే పోలా అన్న ధోరణీయో తెలియదు..." అది వాళ్ళ అంతరాత్మకే వదిలేద్దాం.

ఆ రోజు శనివారం శనివారం అని ఎందుకన్నానో తెలుసా? శనివారం అంటే బ్యాంక్ ఎంప్లాయిస్‌కి మహదానందం. ఎందుకంటే ఆ రోజు రెండు గంటల వరకే పని చేయాల్సి ఉంటుంది గనుక. ఆఫీసర్ మనవాడైతే మరో గంట ముందు కూడా రావచ్చుననుకోండి. అలాగే ఆంధ్రా బ్యాంక్ ముషీరాబాద్ బ్రాంచ్ నుండి ఓ అరగంట ముందే బయట పడ్డాను. స్కూటర్ తారు రోడ్డుపై రివ్వున దూసుకెళ్తుంది. మధ్యాహ్నం టైము కావటం మూలానా బస్టాప్‌ల్లో జనం రద్దీగా ఉన్నారు. బస్ డ్రైవర్‌లకు కూడా లంచ్ టైం అదే కనుక ఏ స్టాప్‌లో నిలుచున్న జనం అదే స్టాప్‌లో పడిగాపులు గాస్తున్నారు. రెండు మూడు స్టాపులు దాటాను గాని అనుకున్న 'ఫిగర్' ఒక్కటి కనబడలేదు. నా కళ్ళు నారాయణగూడ బస్టాప్‌పై పడ్డాయి. స్కూటర్‌కి సడన్ బ్రేక్ పడింది. ఉన్న ఫళంగా నా కళ్ళు ఆమె మీద పడ్డాయి. కొలనులో కలువ పువ్వులా మెరిసి పోతున్న ఆమె చుట్టూరా జనం మాత్రం చూస్తూ నిలుచున్నారు. ఆమెను వర్ణించాలంటే ఎంతో ఉంది. అదంతా ఎందుకు ఇప్పుడొస్తున్న సినీ స్టార్స్ ఆమె అందం ముందు బలాదూర్! ఇంతకంటే ఎక్కువ వర్ణన ఆమె గురించి అనవసరం. స్కూటర్ని ఒక పక్కకి తీసుకెళ్ళి పార్క్ చేశాను. "ఎలా అడిగితే బావుంటుంది?"

చుట్టూ కాకుల్లా జనం మధ్యలో ఆవిడ. ఇంత మంది మనుషుల్ని చీల్చుకుని "లిఫ్ట్‌కావాలా?" అని అడిగితే ఏం బావుంటుంది. "ఎవడ్రా నువ్వు" అన్న ఒక్క మాటంటే చాలు. వాళ్ళందరి ముందు .. పరువేం కాను. ఆఫ్‌కోర్స్ సభ్యతా, సంస్కారం ఉన్న ఏ ఆడది నోరుతెరిచి అలా అనదనుకోండి. కంప్యూటర్లు, స్టార్ టీవీలొస్తున్న ఈ స్పీడుయుగంలో రోజు రోజుకీ పాశ్చాత్య నాగరికతను అనుసరిస్తున్న ఈ రోజుల్లో ఏ ఆడది అంత అసభ్యంగా ప్రవర్తించదు. ఈరోజుల్లో "చైన్ స్నేచర్స్" ఎక్కువైపో

●●●

**★ కాని అందిరికి ఆ టాలెంట్ ఉండదు కదా....**

●●●

★ అఫ్‌కోర్సు సభ్యతా, సంస్కారం ఉన్న ఏ ఆడది నోరు తెరిచి అలా అనదనుకోండి.

తున్నారు. కొంపదీసి దొంగ వెధవని అనుకుంటుందేమో....? మనసు పరిపరివిధాల ఆలోచిస్తుంటే ఎడారిలో ఒయాశిస్సులా ఓ బస్సు సర్రున రావటం బస్టాప్‌కి ఆమడ దూరంలో ఆగటం క్షణంలో జరిగిపోయాయి. బిలబిలమంటూ ఆ బస్సులోకి కొందరెక్కి వెళ్ళటంతో కొంత ఊరట కలిగింది. తను మాత్రం నిల్చున్న స్థానం నుంచి మరో వంద గజాల దూరంలో ఉన్న చెఱుకు రసం బండి దగ్గరకు తాను రావటం కనిపెట్టిన నేను కూడా స్కూటర్ని నెట్టుకుంటూ చెఱుకు రసం తాగుదాం అన్నట్లు ఆమె వైపు సారించాను. తను ఆర్డరిచ్చింది. వాడు చెఱకు గడ పైకి తీసి మరిచి మిషన్లో దోపుతున్నాడు. "అలాగే నాక్కూడా ఓగ్లాస్ ఇవ్వవోయ్" అన్నాను. ఐటెక్స్ కాటుక వాడుతుందో ఏమో? భానుప్రియ కళ్ళలా విలిపిగా ఉన్న ఆమె దృష్టిని నా వైపు సారించింది. ఇదే అదవనుకున్నాను. "ఎక్స్‌క్యూజ్ మీ... మీరు బ్యాంక్‌లో పనిచేస్తారు కదూ..." ఏదో మాట్లాడించాలన్న ఉద్దేశంతో నమ్రతగా అడిగాను. "అబ్బే లేదండి. ఈ పక్కనే ఉన్న ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాను. ఫ్రెష్ అపాయింట్‌మెంట్" కొంచెం బెరుగ్గా అంది. 'ఓ... ఐయామ్‌సారీ మీలాగే ఉందావిడ... ఐయామ్‌సోసారీ మిమ్మల్ని పొరపాటుగా ఊహించుకున్నందుకు" అన్నాను. "ఇట్సాల్ రైట్ దాందేవుంది లెండి. ఇలాంటి పొరపాట్లు జరుగుతునే ఉంటాయి" నిదానంగా అంది. బండివాడు చెఱకు రసం తన కందించాడు.

తనక్కూడా అందిస్తూ "నిమ్మకాయ పిండాలాసార్" అన్నాడు. వద్దులే అన్నాను. "అవునూ... అన్నట్లు మీరెక్కడి వరకు వెళ్ళాలి మీ కభ్యంతరం లేకపోతే నేనూ మీరు వెళ్ళే రూటైతే మిమ్మల్ని డ్రాప్ చేస్తాను". లేని ధైర్యాన్ని కూడగట్టుకుని ఠక్కున అన్నాను. అబ్బే... మీ కెందుకు లెండి శ్రమ అయినా నేనుండేది శాలిబండలో. "ఓ శాలిబండ లోనా... నేను కూడా శాలిబండవతల్నే నండీ ఉండేది. మీకేం ఫర్వాలేదు. పదిహేను నిముషాల్లో మీరు మీ ఇంట్లో ఉంటారు" అన్నాన్నేను. "ఆ శాలిబండేవిటో, అదెక్కడుంటుందో నాకసలే తెలియదు. పేరు మాత్రం వినటం జరిగింది. "పట్నంలో శాలిబండ పేరైనా గోలకొండని"ఎల్.ఆర్. ఈశ్వరి పాడిన పాట. పాట చాలా ఫేమస్ అయింది కూడా. నా ఊహ ప్రకారం ఓల్డ్ సిటీలో చార్మినార్ ప్రాంతంలో ఉండి ఉంటుంది. మనసులోనే అనుకున్నాను. ఇదేవిటి మనిషిని చూస్తే ఇంత మోడ్రన్ గెటప్‌లో ఉంది. ఉండటం ఓల్డ్‌సిటీలోనా? మనసులో అనుకున్నాను. వెంటనే తను ప్రశ్నించింది. "అరె... శాలిబండ



వతలా... ఏ బజార్లోనండి ఉండేది" ఎదురు ప్రశ్నవేసింది. 'గొంతులో వెలక్కాయ పడినట్లు అయింది. "వెంటనే ఏం చెప్పాలో అర్థం కాక అయోమయంలో పడ్డాను. చాలా మంది అంటుంటారు. "ఓల్డ్ సిటీలో బజారు చివర్న దర్వాజాలు" చాలా ఉంటుంటాయని. కంగారుగా అదేనండి అదేదో దర్వాజా' నాక్కూడా కొంచెం తెలియదు ఈ మధ్యనే ఇల్లు రెంటుకి తీసుకున్నాను. నాక్కూడ కొంచెం కొత్తేలెండి.

అన్నానేగాని. "పులి నోట్లో తల దూరుస్తున్నాన్న సంగతి" గ్రహించలేకపోయాను. "ఓ... అదా... దాన్ని 'లాల్ దర్వాజా' అంటారు లెండి. ఆ బజార్లో మహంకాళిమ్మ జాతర మహా గొప్పగా చేస్తుంటారులెండి. దాన్నే అక్కడి వాళ్ళు "బోనాల పండుగ" అంటుంటారు. తను పూర్తి చేసింది. "చార్నియమ్మ ఓల్డ్ సిటీ మొత్తం తెలిసినట్లుంది. చూడబోతే బస్తీ వస్తాదుల్ని పిలిపించి బాడీ మరమ్మత్తు చేయించదు కదా... మనసులో అనుకున్నాను. "పోనీ ఏదో ఒకటి చెప్పి పారిపోతే పోలా? ఛీ.. ఛీ అంత అందమైన అమ్మాయిని వదిలిపెట్టి పారిపోయేటంత అపమర్థుడేం కాదు వీడు.